పల్లవి:చెరసాల పాలైనావా |2| ఓ సంబరాల రాంబాబు
చెరసాల పాలైనావా .........

అనుకున్నది నీవొకటి అయినది మరి వేరొకటి |2|
ముందు చూపు లేదాయె మాయని అపవాదాయే
చెరసాల పాలైనావా .............

పరువే తన పెన్నిధిగా బ్రతికే నీ సోదరిని ఈ |2|
పూలమ్మిన చోటనే కట్టెలమ్మగా చేసి |2|
నిలువనీడ పోద్రోసి నది వీధుల పాల్జేసి ||పల్లవి||

నిన్ను గని మెచ్చుకొని నీకే మనసిచ్చుకొని |2|
ఎన్నెన్నో కలలుగనే ఎన్నెన్నో కలలుగనే
చిన్నదాని జీవితము చీకటిగా చేసి ||పల్లవి||

పని ఇమ్మని యాచించిన ఫక్కుమనే నొక పలువ
పైసలాస చూపించి ఓరచూపు నొక దురువ
పనిజూపి పరువు మాప పైటలాగునొక చణకి
అండలేని ఆడదాని కాదరువే కరువా ఆదరువే కరువా ...

www.telugulyrics.org